# GDC A SIDDIPET , TELUGU DEPARTMENT BEST PRACTICES

## 1. తులసివనం ( Basil garden )








తెలుగు విభాగం ప్రాంగణంలోని ఖాళీ స్థలాన్ని దత్తత తీసుకుని అందులో తులసివనం ఏర్పాటు కోసం కళాశాల ప్రిన్సిపాల్ గారి అనుమతి తీసుకుని తులసి మొక్కలు నాటడం జరిగింది. ఈ తులసివనంలో తులసి జాతికి చెందిన లక్ష్మి తులసి, కృష్ణ తులసి, రాజ తులసి, శంఖ తులసి, కాశి తులసి మొక్కలను సేకరించి దాదాపు 120 మొక్కలను నాటడం జరిగింది. ఈ తులసి వనానికి కాలవసిన నీటి వనరును విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన రక్షిత మంచినీటి ప్లాంట్ నుండి వచ్చిన వృధా నీరును ఉపయోగించడం జరుగుతుంది.

ఔషధ గుణాలున్న ఈ తులసి మొక్కల ద్వారా కళాశాల ప్రాంగణానికంతా స్వచ్ఛమైన ఆక్సిజన్ అందించి విద్యార్థుల మరియు అధ్యాపకుల ఆరోగ్యానికి తోడ్పడాలనే చిరు ప్రయత్నమే ఇది. ఇట్టి మంచి కార్యక్రమంలో తెలుగు విభాగ అధ్యాపకులందరం పాల్గొని , తులసి వనాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ కలుపు మొక్కలను తీస్తూ తులసివన విస్తరణలో మా వంతు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

# కె.వి.రాఘవాచార్య స్మారక సాహిత్య పీఠం ఆధ్వర్యంలో బ్లాగ్ నిర్వహణ

HOME అంతర్జాల ప్రచురణలు రచనలు అంతర్జాల పుస్తకాలు అంతర్జాల పత్రికలు క్విజ్ సాహిత్య సమాచారం దృశ్యమాలికలు చిత్రాలు మా గురించి

Home About Contact

కె.వి.రాఘవాచార్య స్మారక సాహిత్య పీఠం

## ABOUT K V RAGHAVACHARYA GAARU

కరీంనగర్ జిల్లా సిరిసిల్ల తాలూకా నారాయణపురం లో వెంకటమ్మ, కారంచేటి తిరుమల మనోహరాచార్య దంపతులకు 22 జనవరి 1929 రోజున కె వి రాఘవాచార్య జన్మించారు. చిన్నప్పుడు కె వి రాఘవాచార్యులు తండ్రి నీడలోనే చదువుకోవడం వలన, చదువు అంటే ఇదే అని తెలియని రోజుల నుండే వారి విద్యా వ్యాసంగం ప్రారంభమైంది. చిన్నప్పటి నుండే స్తోత్రాలు పద్యాలు ఎక్కాలు వల్లించేవారు. తాను 5 వ సంవత్సరం నుంచి చిత్రాలను చదవటం నేర్చుకున్నాడు. ఆంధ్రనామ సంగ్రహం, సాంబ నిఘంటువు, అమరకోశం వంటివి చదయం చెప్తే మరుసటి రోజు నోటికి చెప్పేవాడు. తన ఎనిమిదవ ఏటలో ఇంట్లో తండ్రి దగ్గర దివ్య ప్రబంధాన్ని నేర్చుకుని నరసింహాచార్య సమక్షంలో అనుసంధానం చేసి ఆయన మెప్పు పొందారు. అది గొప్ప అనుభూతిగా భావించేవారు.



రచనలు

- కథలు
- కవిత
- పుస్తక సమీక్ష



Logo

ఈనాడు
epaper.eenadu.net

## పరిశోధన కేంద్రం.. ప్రత్యేకతల సమాహారం

న్యూస్‌టుడే, సిద్దిపేట టౌన్: డిగ్రీ.. ప్రతి విద్యార్థికి కీలకం. నచ్చిన అంశంపై పట్టు సాధించేందుకు ప్రత్యేక విభాగాలు తోడ్పాటును అందిస్తాయి. రాష్ట్రంలో తొలిసారిగా నెలకొల్పిన సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ-పీజీ కళాశాలలో కేవీ రాఘవాచార్య స్మారక సాహిత్య పీఠం ఈ దిశగా కృషి చేస్తోంది. పరిశోధన, సాహిత్య కేంద్రంగా, గ్రంథాలయంగా విరాజిల్లుతోంది. మూడేళ్ల కిందట కళాశాల పూర్వ విద్యార్థి, విశ్రాంత ఐఏఎస్ అధికారి కేవీ రమణాచారి ఆర్థిక సహకారంతో దీనిని స్థాపించారు.



కళాశాలలోని పీఠంలో తాళపత్రాలను పరిశీలిస్తున్న విద్యార్థులు

**ప్రవేశాలకు తర్ఫీదు:** కేంద్రంలో 2 వేల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. ప్రాచీన తాళపత్ర గ్రంథాలనూ చూడవచ్చు. దాదాపు 15 మంది విద్యార్థుల యూజీసీ నెట్, సెట్‌లో అర్హత సాధించారు. ఓ విద్యార్థి జేఆర్ఎఫ్ (జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్) పొందేందుకు దోహదం చేసింది. హైదరాబాద్ కేంద్రీయ, ఓయూ, కాకతీయ విశ్వవిద్యాలయాల్లో దాదాపు 100 మందికి పైగా పీజీ తెలుగులో ప్రవేశాలు పొందారు. టెట్, డీఈడీ, ఇతరత్రా అంశాల్లో తర్ఫీదు అందిస్తున్నారు.

**తెలుగు ప్రక్రియలకు బ్లాగ్:** ఈ విభాగానికి సంబంధించి ఒక బ్లాగ్‌ను (కేవీ రాఘవాచార్య స్మారక సాహిత్య పీఠం) ఏర్పాటు చేసి పలు రకాల పుస్తకాలు, సాహిత్య సమాచారం అందుబాటులోకి తెచ్చారు. పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసేలా తరచూ క్విజ్‌ను ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్నారు. విద్యార్థుల నుంచి రచనలను ఆహ్వానిస్తున్నారు. ప్రస్తుత విద్యార్థులతో పాటు పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు, పూర్వ అధ్యాపకులు, తెలుగు ప్రక్రియల్లో రచనలను బ్లాగ్‌లో నిక్షిప్తం చేస్తున్నారు. భవిష్యత్తులో ఈ-బుక్స్ అందుబాటులోకి తెచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. తెలుగు విభాగం సహకారంతో రాష్ట్ర స్థాయిలో ఒక సదస్సు, రెండు కార్యశాలలు నిర్వహించారు. పలు సందర్భాల్లో ప్రహేళికలు నిర్వహిస్తున్నారు. 'విద్యార్థులను తెలుగు పరిశోధన వైపు ప్రోత్సహించేందుకు కృషి చేస్తున్నామని.. అనేక అంశాల్లో ఈ పీఠం విద్యార్థులు, అధ్యాపకులకు ప్రయోజనకారిగా మారిందని కళాశాల తెలుగు విభాగాధిపతి ఎస్.మహేందర్ తెలిపారు.

ఈనాడు మెదక్
మరిన్ని జిల్లా వార్తలు 5, 6, 7 పేజీల్లో

Date : 05/03/2021 EditionName : TELANGANA( MEDAK ) PageNo :

29 జూన్ 2021

# పీవీ నరసింహారావుకి శతగళాల నీరాజనం



నేటి వాస్తవాలు జూన్ 28సిద్దిపేట ప్రతినిధి

స్థానిక ప్రభుత్వ డిగ్రీ(స్వయం ప్రతిపత్తి) కళాశాల,సిద్దిపేట స్వయంప్రతిపత్తిలో పీవీ నరసింహారావు శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఆయన జయంతిని పురస్కరించుకుని తెలుగు శాఖ ఆధ్వర్యంలో 'శతగళాల నీరాజనం' కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన ప్రముఖ సాహితీవేత్త డా.పెంచాల శ్రీధర్ మాట్లాడుతూ పీవీ నరసింహారావు ఎనిమిది భాషలలో నిష్ణాతులని,వేయి పడగలు నవలను సహస్రఫణ్ గా హిందీలోకి అనువాదం చేసి తన పాండిత్యాన్ని ప్రదర్శించారని తెలిపారు.సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డా.సి.హెచ్.ప్రసాద్ మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞాశాలి పీవీ నరసింహారావు ఆర్థిక సంస్కరణలు చేసి భారత దేశాన్ని ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాల సరసన నిలిపే కృషి చేసారని,తెలుగు భాషను సులభతరమైన రీతిలో అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేసారని తెలిపారు.కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.కె.హుస్సేన్ మాట్లాడుతూ రాజనీతిజ్ఞుడు పీవీ నరసింహారావు మొదటి మానవ వనరుల అభివృద్ధిశాఖ మంత్రిగా పని చేసారని ఆ కాలంలో పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో నవోదయ పాఠశాలలు ప్రారంభించారని తెలిపారు.ఈ సందర్భంగా విభాగంగా వంద గొంతులతో పీవీ నరసింహారావు గురించి రూపొందించిన వీడియో అందరినీ ఆకట్టుకుంది.కార్యక్రమంలో తెలుగు శాఖాధిపతి ఎస్.మహేందర్, ఐక్యూఏసీ సమన్వయకర్త డా.సి.హెచ్ మధుసూదన్,మహేందర్ రెడ్డి,శైలజ,నిర్మల కుమారి,సుకహరి రమణ,వరుణ్ ధరణ్,వేణు,సంపత్,సరేష్,రామస్వామి ఇతర అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

ఈనాడు
epaper.eenadu.net

# 'పీవీ బాటలో పయనిద్దాం'

**సిద్దిపేట టౌన్, న్యూస్‌టుడే:** బహుముఖ ప్రజ్ఞాశాలి, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సేవలు చిరస్మరణీయమని, మహనీయుల స్ఫూర్తిగా సమాజం ముందడుగు వేయాలని సిద్దిపేటకు చెందిన రచయిత ఉండ్రాళ్ల రాజేశం, బస్వరాజ్‌కుమార్, శ్రీచరణ్‌సాయిదాస్ అన్నారు. సోమవారం పీవీ శతజయంతి సందర్భంగా పట్టణంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ-పీజీ కళాశాలలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో 'శతగళాల నీరాజనం' పేరిట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన సాహితీవేత్త డా. శ్రీధర్, ప్రిన్సిపల్ ప్రసాద్ పాల్గొన్నారు. పీవీ ముమ్మాటికీ కాంగ్రెస్ వాడేనని, ఆయన పేరును వాడుకునేందుకు కొన్ని పార్టీలు ఆత్రుత్సాహం ప్రదర్శిస్తున్నాయని డీసీసీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి అన్నారు. సిద్దిపేటలోని పార్టీ జిల్లా కార్యాలయంలో పీవీ శతజయంతి నిర్వహించారు.



సిద్దిపేటలో మాట్లాడుతున్న శ్రీధర్

**హుస్నాబాద్:** హుస్నాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ చౌరస్తా వద్ద పీవీ చిత్రపటానికి పట్టణ అధ్యక్షుడు అక్కు శ్రీనివాస్‌తో పాటు పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. 15వ వార్డులో మున్సిపల్ వైస్‌ఛైర్మన్ ఆయిలి రజితతో పాటు పలువురు నివాళులర్పించారు

**గజ్వేల్:** గజ్వేల్ మండలం రిమ్మనగూడలోని సురభి దయాకర్‌రావు ఫార్మసీ కళాశాలలో పీవీ చిత్రపటానికి పూలమాలలు వేశారు.

**కోహెడ రూరల్:** కోహెడ మండలంలోని తీగలకుంటపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో పీవీ జయంతి నిర్వహించారు. సర్పంచి మ్యాకల చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.



Date : 29/06/2021 EditionName : TELANGANA
( SIDDIPET ) PageNo : 03

19

శతవసంతాల పి.వి. స్మృతిలో శతగళాల నీరాజనం. 28/06/21.

పి.వి సంస్మరణ సభ

28/06/2021 నాడు పి.వి నరసింహా రావు గారి శతజయంతిని పురస్కరించుకొని కళాశాలలోని తెలుగు విభాగం అధ్యాపకులు అన్ని వర్గాల ప్రజలనుండి వారి అభిప్రాయాన్ని రికార్డు చేసి (100 మంది) వీడియో తయారు చేసి 28/06/2021 న కళాశాల ప్రిన్సిపల్ డా. సి.హెచ్ ప్రసాద్ గారి చేతుల మీదుగా విడుదల చేసారు. ఈ వీడియోలో చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు అందరి అభిప్రాయాలు సేకరించడం జరిగింది. దానితో పాటుగా పి.వి జయంతిని పురస్కరించుకొని జయంత్యుత్సవాలను కూడా తెలుగు విభాగం చాలా ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపల్, తెలుగు విభాగ అధ్యాపకులు, కళాశాలలోని బోధన, బోధనేతర సిబ్బంది హాజరయ్యారు.

HOD TELUGU,
GDC(A), SIDDIPET,
Telangana-502 103.







Scanned with CamScanner